నమస్తే తెలంగాణ

# వికారాబాద్

I | హైదరాబాద్, శనివారం 7 డిసెంబర్ 2024 | VIKARABAD


## అరెస్టులతో ప్రజాగ్రహాన్ని ఆపలేరు..



పోలీసులు అదుపులో కొత్తూరు బీఆర్ఎస్ నాయకులు

కొత్తూరు : అరెస్టులతో ప్రజాగ్రహాన్ని ఆపలేరని..ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్‌యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు 'చలో ట్యాంక్‌బండ్'కు వెళ్లకుండా పోలీసులు శుక్రవారం ఉదయమే దేవేందర్‌యాదవ్‌తోపాటు పలువురు బీఆర్ఎస్ శ్రేణులను ముందస్తుగా అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. అరెస్టైన వారిలో మెండె కృష్ణయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, నర్సింహాగౌడ్, లక్ష్మయ్య, బాల్‌రాజు, బండి కృష్ణ, రాజశేఖర్, రవీనాయక్ ఉన్నారు.

## హౌస్ అరెస్ట్

దోమ : చలో ట్యాంక్‌బండ్ నిరసనకు వెళ్లకుండా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు రాజిరెడ్డిని శుక్రవారం దోమ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.



దోమలో రాజిరెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



ఇబ్రహీంపట్నం ఠాణాలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం..

### బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు జెర్కోని రాజు

ఇబ్రహీంపట్నం రూరల్ : చలో ట్యాంక్‌బండ్ నిరసనకు వెళ్తున్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్, ఆదిబట్ల ఠాణాలకు తర లించడం సిగ్గు చేటని బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు జెర్కోని రాజు మండిపడ్డారు. అరెస్టైన వారిలో బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, నాయకులు కరుణాకర్, రాజ్‌తారక జలంధర్, నాని, శ్రవణ్‌లను ముందస్తు అరెస్టులు చేశారు.



కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నది..

### మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్ : కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నదని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ ధ్వజమెత్తారు. హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ.. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు 'చలో ట్యాంక్‌బండ్'కు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు మండలంలో అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడమే పనిగా రేవంత్ సర్కార్ పెట్టుకున్నదని మండిపడ్డారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ కడ్తాల్ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు తులసీరాంనాయక్, శ్వేతాభూనాథ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ గోపాల్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు నర్సింహ, రామచంద్రయ్య, మహేశ్‌యాదవ్, పాండు, మహేశ్, అంజి, కృష్ణ, శ్రీను, రమేశ్, మహేశ్‌గౌడ్, మల్లేశ్, సురేశ్, నాగార్జున, రాజు, భీమన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఎమర్జెన్సీ పాలన తలపిస్తున్నది..

### బీఆర్ఎస్ నేతలు అనంతరెడ్డి, ఆంజనేయులు

మొయినాబాద్ : రేవంత్ పాలన ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నదని, ఉద్యమాలను అరెస్టులతో ఆపలేరని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, చేవెళ్ల డివిజన్ నాయకుడు దేశమొల్ల ఆంజనేయులు అన్నా రు. హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు శుక్ర వారం ఆందోళన చేపట్టాలని నిర్ణయించుకున్న విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకుని ఠాణాకు తర లించి, సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేశ్‌రెడ్డి, సుధాకర్ యాదవ్, రావూఫ్, వెంకట్‌రెడ్డి, పరమేశ్, అంజయ్యగౌడ్, ప్రవీ ణ్, సత్తిరెడ్డి, నర్సింహారెడ్డి, భాస్కర్, శుకూర్ తదితరులు పాల్గొన్నారు.




మొయినాబాద్‌లో బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు



# నిరసనకు భయపడి

మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులను ఎక్కడికక్కడ అరెస్టు చేసిన పోలీసులు

### హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా 'చలో ట్యాంక్‌బండ్'కు వెళ్లకుండా అడ్డగింత..

### వికారాబాద్‌లో మెతుకు ఆనంద్ హౌస్ అరెస్టు..

# నిర్బంధం..

*బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ శుక్రవారం 'చలో ట్యాంక్‌బండ్'కు పిలుపునివ్వగా.. పోలీసులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులను అక్కడికి వెళ్లకుండా తెల్లవారు జాము నుంచే ముందస్తుగా అరెస్టు చేసి ఠాణాలకు తరలించారు. బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను పోలీసులు ఉదయమే గృహనిర్బ ంధం చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు జగదీశ్వర్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెట్టి, అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖం డించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నదని.. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతున్నదని.. నిరసన తెలిపే హక్కు కూడా ప్రతిపక్షానికి లేదా అని మండిపడ్డారు.*

## ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు..

### - బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, డిసెంబర్ 6 : అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్క లేరని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చలో ట్యాంక్‌బండ్ నిరసనకు పిలుపునివ్వగా.. మెతుకు ఆనంద్ అక్కడికి వెళ్లకుండా పోలీసులు ఉదయమే గృహ నిర్బంధం చేసి.. కౌన్సిలర్ గోపాల్, నాయకుడు విజయ్‌కుమార్‌ను అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెట్టి, అరెస్టు చేయడంతో మండిపడ్డారు.



బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గోపాల్, నాయకుడు విజయ్‌కుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు

## నిరసన తెలిపే హక్కు కూడా లేదా..?

### బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఖాజామొయినుద్దీన్

యాచారం : 'చలో ట్యాంక్‌బండ్'కు వెళ్తారనే సమాచారంతో పలువురు బీఆర్ఎస్ శ్రేణులను ఉదయమే పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. పోలీసుల తీరుపై వారు తీవ్రస్థాయిలో మండిపడ్డా రు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖాజమొయినుద్దీన్ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతున్నదని మండిపడ్డారు. ప్రతిపక్షానికి నిరసన తెలిపే హక్కు కూడా లేదా..? అని ప్రశ్నిం చారు. అరెస్టైన వారిలో చిన్నోళ్ల యాదయ్య, జానీ, వెంకటేశ్, జంగయ్య, శివ, రవి, మహేశ్, హరికృష్ణ, అబ్బాస్ తదితరులు ఉన్నారు.




యాచారంలో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

## అరెస్టు దారుణం

### చేవెళ్ల బీఆర్ఎస్ శ్రేణులు

చేవెళ్లటౌన్ : చలో ట్యాంక్‌బండ్ నిరసనకు వెళ్తున్న పలువురు బీఆర్ఎస్ శ్రేణుల ను పోలీసులు అరెస్టు చేసి ఠాణాను తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టు దారుణమని, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్, మండల అధ్యక్షుడు ప్రభాకర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, మాజీ డైరెక్టర్ వెంకటేశ్, రాంప్రసాద్, గని తదితరులు ఉన్నారు.



పోలీసుల అదుపులో చేవెళ్ల బీఆర్ఎస్ శ్రేణులు

## నిలదీస్తే కేసులా..?

నవాబుపేట : ప్రశ్నిస్తే.. నిలదీస్తే కేసులు పెట్టి లోపలేసే దుస్థితి తగదని బీఆర్ఎస్ నవాబుపేట మండలాధ్యక్షుడు అనంతమోళ్ల దయాకర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నాయకులు 'చలో ట్యాంక్‌బండ్'కు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడంపై మండిపడ్డారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఘనపురం శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి మహేశ్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మాణిక్‌రెడ్డి, జగన్‌రెడ్డి, సంతోష్, రాజు ఉన్నారు.



నవాబుపేట ఠాణాలో బీఆర్ఎస్ నేతలు

## మర్పల్లిలో..

మర్పల్లి : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయ కులను పోలీసులు హైదరాబాద్‌కు వెళ్లకుండా శుక్రవారం ఉదయమే అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. అరెస్టైన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు మధుకర్, గౌస్, మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, మర్పల్లి మాజీ ఉప సర్పంచ్ రాజు, మిత్ర, రవీందర్, నవీన్, సుభాష్, నర్సింహులు ఉన్నారు..



బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

## సమగ్రశిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### టీఎస్ ఎస్‌యూఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు

వికారాబాద్, డిసెంబర్ 6 : విద్యాశాఖలో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని టీఎస్ ఎస్‌యూఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు గంగ్యానాయక్ డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట రిలే దీక్ష లు చేపట్టారు. ఈ సందర్భంగా గాంగ్యానాయక్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యమంత్రి స్పందించి ఇచ్చిన హామీని నెరవేర్చాలని.. లేనిపక్షంలో ఈ నెల పదో తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడుతామన్నారు. దీక్షలో మెసెంజర్ అధ్యక్షుడు శ్రీశైలం, ఎంఐఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా సమగ్రశిక్ష కేజీబీవీ ఎస్‌వోలు ప్రభావతి, స్వరూప, స్రవంతి, ఆశాలత, మంగమ్మ, శైలజ, రాజేశ్వరి, పీటీఐలు అనిల్, జంగయ్య, రాఘవేందర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట రిలే దీక్ష చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

## పాలన గాడి తప్పింది..

ఆమనగల్లు : రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని బీఆర్ఎస్ పార్టీ ఆమన గల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. చలో ట్యాంక్‌బండ్ నిరసనకు వెళ్తున్న పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీ సులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం పత్యానాయక్ మాట్లాడుతూ..రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా ప్రశ్నించే నాయకులను అరెస్టు చేస్తున్నదని మండిపడ్డారు. అరెస్టైన వారిలో మాజీ ఎంపీటీసీ దోనాదుల కుమార్, మాజీ ఏఎంసీ డైరెక్టర్లు సురమల్ల సుభాష్, రమేశ్‌నాయక్, నిరంజన్‌గౌడ్, సయ్యద్ ఖలీల్, బాలస్వామి, శివకుమార్, గణేశ్, వెంకటేశ్, సైదులు, యాదయ్య, భాస్కర్ తదితరులు ఉన్నారు.



ఆమనగల్లు ఠాణా ఆవరణలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

## రాష్ట్రంలో నిర్బంధ పాలన..

### - మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్

కొడంగల్ : రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగుతున్నదని మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ మండిపడ్డారు. చలో ట్యాంక్‌బండ్ నిరసనకు హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు మాజీ సర్పంచ్ అశోక్, మంజులాల్‌నాయక్, ఆశప్ప, బాలరాజు, మల్కప్ప తదితరులను అదుపులోకి తీసుకున్నారు.



దౌల్తాబాద్ పీఎస్‌లో అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు